ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 సిద్దిపేట
శుక్రవారం 8 ఆగస్టు 2025



అహో..అర్బన్ పార్క్

- శరవేగంగా అక్కన్నపేట అటవీ ప్రాంతంలో పనులు
- రూ.2కోట్ల వ్యయంతో 50 హెక్టార్లలో ఏర్పాటు
- వాచ్ టవర్, గెజిబోలు, ఆటవస్తువులు.. మరెన్నో
- హైదరాబాద్‌వాసులకూ విహార కేంద్రంగా..

7





జయారెడ్డి - గుణచైతన్యరెడ్డిలకు ఆశీస్సుల వెల్లువ

సంగారెడ్డిలోని రామమందిర్ వేదికగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డిల తనయ జయారెడ్డి వివాహం గుణచైతన్యరెడ్డితో గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.















గజ్వేల్‌లో చేనేత విగ్రహం

గజ్వేల్, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): చేనేత దినోత్సవం సందర్భంగా గజ్వేల్‌లో చేనేత విగ్రహాన్ని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్, ఆప్కో మాజీ చైర్మన్ తలకొక్కుల రాజు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ మాజీచైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు వంటేరి యాదవరెడ్డి, చిన్నమైల్ అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు.

రాఖీ పండుగకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



సంగారెడ్డి అర్బన్/మెదక్ అర్బన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రాఖీ పండుగ సందర్భంగా టీజీఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. ప్రతీ ఏడాది పండుగ సందర్భంగా ప్రయాణికులు రద్దీ మేరకు మూడు రోజుల పాటు అదనపు బస్సులు నడుపుతున్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో అదనపు సర్వీసులు నడపాలని నిర్ణయించింది. ఈసారి రాఖీ పండుగతోపాటు ముందు రోజు శుక్రవారం(నేడు) వరలక్ష్మీవ్రతం, 10న ఆదివారం సాధారణ సెలవుతో కలిపి మూడు రోజులపాటు వరుస సెలవులున్నాయి. పాఠశాలలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వరుస సెలవులు ఉండటంతో ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని సర్వీసులను నడపనున్నారు. హైదరాబాద్ నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాకు వచ్చే ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశాల నేపథ్యంలో రీజియన్ వ్యాప్తంగా సుమారు 200పైగా అదనపు సర్వీసులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉంటే అదనంగా మరిన్ని బస్సులు నడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదిలా ఉంటే స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల నుంచి ఆర్టీసీ అదనపు చార్జీలు వసూలు చేయనున్నది.

సీపీ కార్యాలయ ఆవరణలో
స్వాతంత్ర్య వేడుకలు
- కలెక్టర్ హైమావతి



సీపీ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి, అధికారులు

సిద్దిపేట క్రైం ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సీపీ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. శకటాల ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అతిథులకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

చేనేత కార్మికుల ఆర్థిక సంక్షేమానికి సహకారం

చేనేత కార్మికుల ఆర్థిక సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హైమావతి అన్నారు. గురువారం జిల్లా చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా చేనేత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నేతన్నల సంక్షేమం, అభివృద్ధికి సొసైటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 40 నుంచి 50 ఏళ్లుగా చేనేత వృత్తిలో కొనసాగుతున్న పలువురు నేత కార్మికులను సన్మానించారు. వ్యాస రచన, ప్రసంగం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. నేతన్న పొదుపు పథకం కింద 550 మంది లబ్ధిదారులకు రూ.15,84000 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అధికారి సాగర్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఉద్యానవనశాఖ అధికారి, జడ్పీసీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక మండలం పోతారం గ్రామంలో సకాలంలో నీరు అందక ఎండుతున్న వరి పొలం

సాగు.. సంక్షోభం!

- కరువు కోరల్లో జిల్లా రైతులు
- సకాలంలో కురవని వర్షాలు, వాగులకు చేరని నీరు..
- వర్షాభావంతో బీడుగా మారిన భూములు
- గతేడాది కంటే లక్షన్నర ఎకరాలకు తగ్గిన సాగు విస్తీర్ణం

కాలం కన్నేరజేసింది.. వర్షాలు కురిసినట్టే కురిసి ఆగిపోయాయి. తలాపునే నీటిబండాగారాలున్నా.. సాగునీటి కష్టాలు తీర్చలేని పరిస్థితి. ఫలితంగా జిల్లాలో సాగు ఆశలు పెట్టుకున్న రైతాంగం ఈసారి చతికిల పడింది. ఈపాటికే పచ్చని రంగేసుకోవాల్సిన భూతల్లి అనుకున్నంత సాగు లక్ష్యాన్ని చేరలేదు. ఇప్పటివరకు వ్యవసాయ అధికారుల అంచనాల ప్రకారం సుమారు లక్షన్నర ఎకరాలు గతేడాది కంటే తక్కువగానే సాగవుతుంది.

- దుబ్బాక, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి)

నాలుగేండ్లుగా అనుకున్నంతగా వర్షపాతం లేనప్పటికీ, ఈపాటికే జిల్లాలోని మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్ ద్వారా నీటిని కొన్ని చెరువుల్లోకి మళ్లించారు. సగానికిపైగా చెరువులకు కాలువలను పూర్తి చేయకున్నా.. వాగుల ద్వారా సాగునీరు అందింది. మూడేళ్ల క్రితం కూడవెళ్లి వాగుతోపాటు జిల్లాలోని వాగులన్నీ నీటితో నింపారు. రెండేళ్లనుంచి అడపాదడపా నీటిని ప్రభుత్వం వాగులకు విడుదల చేసినప్పటికీ, సకాలంలో నీటిని విడుదల చేయలేకపోయారు. జిల్లాలోని 1715 చెరువులు, కుంటల్లో సగానికి పైగా నీటిని కాలువల ద్వారా అందించారు. ఐతేకాలువలను పూర్తి చేస్తే, జిల్లాలో సాగు విస్తీరణం పెరుగుతుందని భావిస్తే, గత మూడేళ్లనుంచి తగ్గుతూ వస్తుంది. 2022 నుంచి వరి, పత్తి సాగు పెరుగుతూ వచ్చి 2023, 2024 వరకు అనూహ్యంగా సాగు విస్తీర్ణం పెరిగింది. ఈ ఏడాది మాత్రం అనూహ్యంగా తగ్గింది. గత ఏడాది కంటే 1.46లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడకపోవడంతో నారుమళ్లు వేసిన రైతాంగం సాగునీటి మీద ఆశలు పెట్టుకోలేక, వర్షాలు పడకపోవడంతో బీడుగానే ఉంచారు. సుమారుగా నాట్లకాలం దాటుతుండటంతో ఈరెండు రోజుల్లో వర్షాలు పడితే, మరో 50 వేల ఎకరాల వరకు వరిసాగు అయ్యే అవకాశం ఉంది. అంతకంటే ఎక్కువగా సాగు పెరిగే అవకాశం అయితే కనపడడం లేదు. అలాగే పత్తిపంట సాగు కూడా గతేడాది కంటే 11 వేల ఎకరాల పైచిలుకు తగ్గింది. మొక్కజొన్న పంట కూడా 3వేల

మిగతా 8వ పేజీలో



అడుగంటిన భూగర్భజలాలు

చేర్యాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల మండలంలో కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షం మినహా ఆశించిన స్థాయిలో వానలు కురవలేదు. కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత సీజన్ మాదిరిగానే ఈసారి కూడా భూగర్భజలాలు అడుగంటాయి. బోర్లు పనిచేయక, వర్షాలు కురవక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గుర్జకుంటకు చెందిన నంగి చంద్రయ్య రెండు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. సకాలంలో నీరందక పొలం ఎండుముఖం పట్టింది. ఈసారి కూడా నష్టాలే మిగిలేలా ఉన్నాయని కన్నీరుమున్నీరవుతున్నాడు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి చెరువులు, కుంటలు నింపడంతో పాటు కాలువల ద్వారా నీటిని వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

హుస్నాబాద్ కోర్టు రెండవ శ్రేణి
జడ్జిగా రాజశేఖర్‌రెడ్డి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి నుంచి నియామక పత్రం అందుకుంటున్న రాజశేఖర్‌రెడ్డి

హుస్నాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ కోర్టు ప్రత్యేక రెండవ తరగతి న్యాయమూర్తిగా ఎం.రాజశేఖర్‌రెడ్డి నియామకం అయ్యారు. గురువారం ఆయన సిద్దిపేటలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. సిద్దిపేటకు చెందిన రాజశేఖర్‌రెడ్డి హుస్నాబాద్ కోర్టు ప్రత్యేక రెండవ తరగతి న్యాయమూర్తిగా నియామకం కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

గర్భిణులపై
శ్రద్ధ వహించాలి
- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సీహెచ్ ధన్‌రాజ్

గజ్వేల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సీహెచ్ ధన్‌రాజ్ సూచించారు. గజ్వేల్‌లోని బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ యూనిట్, గజ్వేల్ ఆసుపత్రిలో ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) అభ్యర్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాలో నిర్వహిస్తున్న వైద్యరోగ్య కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరచుకోవాలని చెప్పారు. పాలియేటివ్ కేర్ యూనిట్‌లో రోగులతో మాట్లాడారు. ఆయనవెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీనివాస్, రేవతి, తులసి, గీత, పల్లవి, సీహెచ్‌వో రవీందర్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



గజ్వేల్ బస్తీ దవాఖానాలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో ధన్‌రాజ్



సామూహిక కుంకుమార్చనలు

కొండపాక, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కొండపాకలోని అష్టాదశ శక్తిపీఠంలో శ్రావణమాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గండె ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు.

విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు 6

అప్పుల బాధతో గడ్డి మందు తాగిన వ్యక్తి
- చికిత్స పొందుతూ మృతి 6

ముగిసిన వృక్షశాస్త్ర రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ 7

12 ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్ల పంపిణీ
- పదోతరగతి విద్యార్థులకు మోదీ కానుక 8

గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు
- సింగిల్ విండో చైర్మన్‌శివయ్య 8

విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ పంచాయతీ కార్యదర్శి ఎటిబాబు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తుండగా, మార్గమధ్యలో రేషన్ షాపు వద్ద ఇద్దరు వ్యక్తులు మద్యం సేవిస్తుండ టాన్ని గమనించారు. ప్రభుత్వ స్థలంలో మద్యం సేవించడంపై వారిని ప్రశ్నించగా, రవి, నర్సింహులు అనే వ్యక్తులు అసభ్యకరంగా మాట్లాడి, ఆయన విధులకు ఆటంకం కలిగించారు. దీంతో ఎటిబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూజల విషయంలో ఘర్షణ

● పరస్పరం దాడి.. కేసు నమోదు

పటాన్‌చెరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో పూజల విషయంలో జరిగిన ఘర్షణలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం, బీహార్‌కు చెందిన దంపతులు తమ కొత్త ఇంట్లో సంప్రదాయ పద్ధతిలో గృహప్రవేశ పూజలు చేస్తున్నారు. తెల్లవారుజామున పూజలు చేస్తుండగా, అనుమానం వచ్చిన పక్కింటి వారు దుర్గయ్య, హేమంత్‌లు దాని గురించి ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన బీహార్ దంపతులు ఘర్షణకు దిగడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రవి, దుర్గయ్య, హేమంత్‌లకు గాయాల య్యాయి. దుర్గయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారు ప్రమాదంలో ఇద్దరి మృతి


బాలమణి, అంజనేయులు(ఫైల్)

శివ్వంపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చాకరిమెట్ల దేవాలయం సమీపంలో గురువారం జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన బాలమణి (70)ని ఆమె చిన్న కుమారుడు నర్సింహులు ఇంటికి తీసుకె ళ్తుండగా, లింగాపూర్‌కు చెందిన డ్రైవర్ అంజనేయులు (35) కారు నడు పుతున్నాడు. ఈ క్రమంలో చాకరిమెట్ల దేవాలయం వద్ద మూలమలు పులో కారు అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొంది. ఈ ఘటనలో బాల మణి, డ్రైవర్ అంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఆసుపత్రికి తరలిం చారు. బాలమణి కుమారుడు నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. శివ్వంపేటలో నిర్వహించిన బాలమణి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే సునీతా రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువాసిని రెడ్డి, నర్సాపూర్ మున్సి పల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో గడ్డి మందు తాగిన వ్యక్తి

● చికిత్స పొందుతూ మృతి

సిద్దిపేట రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన పెండ్యాల సుధాకర్ రెడ్డి(45) ఐదేళ్ల క్రితం ఇర్కోడు గ్రామంలో ఇల్లు నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. కూలి పనులు చేసేకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు అధికం కావడంతో మనస్తాపం చెంది సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని సిరిసిల్ల జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులుగా చికిత్స పొందుతూ గురు వారం మరణించాడు. మృతుడికి భార్య మంజుల, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంజుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం దుకాణంలో చోరీ


మద్యం దుకాణం పై కప్పు రేకులు తొలగించిన దృశ్యం

పుల్కల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పుల్కల్ మండల కేంద్రంలోని వినాయక వైన్స్‌లో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలి యని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఈ ఘటన జర గడం ఆందోళన కలిగిస్తోంది. దుండగులు మద్యం దుకాణం పైకప్పు రేకులను తొల గించి లోపలికి ప్రవేశించి, సుమారు రూ.25 వేల నగదు, ఖరీదైన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. గత పక్షం రోజుల్లో సింగూరులోని మహాలక్ష్మి వైన్స్ లోనూ రూ.90 వేలు చోరీ జరిగింది. అలాగే జూలై 18న చౌటకూర్‌లో గుండ య్యకు చెందిన రూ.60 వేల విలువైన నాలుగు మేకలను దొంగిలించారు. వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీ లేకపోవడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

2 కిలోల ఎండు గంజాయి పట్టివేత


గంజాయి, నిందితుడిని చూపిస్తున్న అధికారులు

వట్‌పల్లి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రెండు కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ గాంధీ నాయక్, ఎస్‌ఐ యాదయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయిపై నమ్మదగిన సమాచారం అందడంతో వట్‌పల్లి శివారులో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండలంలోని మంచిరాలతం డాకు చెందిన పి. జయపాల్ నాగలగిద్ద నుంచి వట్‌పల్లికి గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. రూ.1.70 లక్షల విలువైన రెండు కిలోల గంజాయి, ఒక బైక్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టే బుల్ హలీం, సిబ్బంది అనిల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం


మోయిజ్(ఫైల్)

జహీరాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సంగా రెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో, మండలంలో వేర్వేరుగా ఇద్దరు వ్యక్తులు అదృశ్యమయ్యారు. జహీరాబాద్ పట్టణంలోని హమాలీ కాలనీకి చెందిన మోయిజ్ (48) ఈ నెల 3న అదృశ్యమ య్యాడని పట్టణ ఎస్‌ఐ వినయ్‌కుమార్ తెలి పారు. రాంనగర్‌కు చెందిన మోయిజ్ కూలి పనులు చేస్తుంటాడని, రోజు మాదిరిగానే ఉదయం 6 గంటలకు పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. బంధు మిత్రుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో మోయిజ్ భార్య షబానా బేగం గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోయిజ్ ఆచూకీ తెలిసిన వారు జహీరా బాద్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ కోరారు.

హుగ్గెలి గ్రామంలో మహిళ..



బక్కమ్మ(ఫైల్)

జహీరాబాద్ మండలంలోని హుగ్గెలి గ్రామంలో మహిళ అదృశ్యమైంది. రూరల్ ఎస్‌ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం హుగ్గెలి గ్రామానికి చెందిన జంబుల బక్కమ్మ(48) ఈ నెల 4న రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకు న్నది. ఉదయం లేచి చూసేసరికి బక్కమ్మ కని పించలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతి కినా ఆచూకీ లభించలేదన్నారు. దీంతో ఆమె కుమారుడు జంబుల వంశీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బక్కమ్మ ఆచూకీ తెలిసిన వారు 8712661847, 8712655674, 8712656731 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


లక్ష్మయ్య (ఫైల్)

గజ్వేల్‌రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమా దంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బందెల లక్ష్మయ్య(58) రోడ్డు దాటుతుండగా సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొ ట్టింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకుని లక్ష్మయ్యను గజ్వేల్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు రాత్రి సెకండ్ షో పెయిడ్ ప్రీమియర్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | ART సినిమాస్ - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్ | శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.30,11.15,2.30,6.00,9.30
సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30 am | సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45 am
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30 | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,9.45 | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.45,6.15,9.45 | తారకరామ 70 - కాచిగూడ 7.45am | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00am
తాళ్ళూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 | BR హైటెక్ - మాదాపూర్ 7.45 am | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15 | నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30
GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00 am | రంగ - జీడిమెట్ల 11.00,2.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am | ఎంజెలా సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am | సినీపోలిస్ - ఆర్.సి.పురం 4.30pm
ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 5.20pm | సినిమాస్ - బాలానగర్ 1.50pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35pm | సినిమాస్ - చందానగర్ 5.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm
శ్రీనివాస - కరీంనగర్ 1.15pm | ఉషా ప్రసాద్ - నిజామాబాద్ 11.11am
SRI LAKSHMI PICTURES 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల


ఫోరం మాల్ - కూకట్‌పల్లి 12.00pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05am
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.35am
ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | వెంకటరమణ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల - మహబూబ్‌నగర్
SKML MOTION PICTURES THROUGH GANESH BHARI 9296509333, 9299992173 మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే బ్రహ్మాండమైన విడుదల


జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35am | సినిమాస్ - చందానగర్ 11.05am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30am | ఏషియన్ రాధిక - కాప్రా 10.35am
సినిమాస్ - బాలానగర్ 11.00am | మహాలక్ష్మి - మౌలాలి 11.00am
ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల - మహబూబ్‌నగర్ | రమణ - నాగర్‌కర్నూల్ | సత్యనారాయణ - చెందూరు
GANESH BHARI 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.20,8.05 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,3.55
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.15 | టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 12.00,11.10
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.45pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,4.25
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.35,10.40 | సినీపోలిస్ - ఆర్.సి.పురం 1.15,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,7.35
గలేరియా - పంజాగుట్ట 1.35,10.20 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 7.45pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GEETHA FILM DISTRIBUTERS

విజయవంతమైన 2వ వారం


సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.15,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.20,5.10,8.05,10.55 | ప్రిస్టీమాల్ - గచ్చిబౌలి 10.45,1.45,7.50,11.05 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.20,4.15,7.10,10.25 | రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.10,1.20,7.40,10.50
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.25,1.10,4.15,7.10,7.30,10.25 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.15,4.30,7.45,10.50 | ఏషియన్ ఎఆర్‌టి - వనస్థలిపురం 10.35,1.30,4.35,7.20,10.25 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.30,7.40,10.55 | ఎం.పి మాల్ - కాచిగూడ 12.55,4.10,7.25,10.40 | సినీపోలిస్ - ఆర్.సి.పురం 10.35,1.30,4.35,7.20,10.25 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00 | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.25,4.30,7.25,10.40 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.35,7.20,10.25 | ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 2.00,7.30,10.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.40,7.40,11.00 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్

నేడే బ్రహ్మాండమైన విడుదల


సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.35am
పివిఆర్ - ముసారాంబాగ్ 11.00am
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.00pm
ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | వెంకటరమణ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల - మహబూబ్‌నగర్
SKML MOTION PICTURES THROUGH GANESH BHARI 9296509333, 9299992173 మరియు మీ అభిమాన థియేటర్లలో

FOR FIRST DAY SHOWS
BUY 1 TICKET GET 1 FREE!*
USE CODE ANDAAZ 2
*T&Cs Apply


AMB CINEMAS - Capital Mall, Gachibowli : 10.30 am & 4.45 pm. | APARNA CINEMAS Nallagandla : 1.40 & 4.50 pm
PVR Sujan Forum Prestige Mall - Kphb : 2.15 pm | Inorbit Mall - Cyberabad : 7.20 pm | Next Galaria Mall - Panjagutta : 2.15 pm | Irrum Manzil : 7.45 pm | Moosaram Bagh : 7.45 pm.
INOX GVK One - Banjara Hills : 4.35 pm MP Mall - Kachiguda : 7.45 pm | GSM Mall - Miyapur : 10.40 pm Sattva Necklace - Kavadiguda : 4.40 pm.
cinépolis Mantra Mall - Attapur : 2.30 pm Sudha - Shah Ali Banda : 2.20 pm TNR Mall - Kompally : 4.45 pm | MOVIETIME SLN Terminus Mall, Gachibowli :8.00 pm
MOVIE MAX AMR - ECIL Secunderabad : 5.45 pm. | ASIAN CINEMAS M Cube - Attapur 1.30 & 7.25 pm.
METRO Bahadur Pura : 11.00 am, 2.00, 6.00 & 9.00 pm. | and other cinemas.

బూడిదైన ఫార్మా కోల్డ్ స్టోరేజ్

సోలార్ ప్యానల్ వద్ద షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు

రూ.కోట్లల్లో నష్టం వాటిల్లినట్లు అంచనా

గుమ్మడిదల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి గుబ్బ ఫార్మా కోల్డ్ స్టోరేజ్ బూడిదైన ఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటుచేసుకున్నది. రాత్రి 9 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగగా, స్టోరేజ్‌లో రసాయన పదార్థాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి, కొంతసేపటికే బూడిదగా మారిపోయింది. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఐదు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. దాదాపు తొమ్మిది గంటల పాటు శ్రమించగా గురువారం మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. కోల్డ్ స్టోరేజ్‌లో లిక్విడ్ పౌడర్లు, కెమికల్స్ నిల్వ ఉండటంతో పెద్దఎత్తున పేలుళ్లు సంభవించడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు రాత్రి నుంచే అటువైపు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. డీఎస్పీ ప్రభాకర్, సీఐ నయీముద్దీన్, ఎస్ఐ లక్ష్మీకాంత్‌రెడ్డి సంఘటనా స్థలంలోనే మకాం వేసి చర్యలు చేపట్టారు. అందరి సహకారంతో అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగారు. స్టోరేజ్‌లో సోలార్ ప్యానల్ వద్ద షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. స్టోరేజీలో వివిధ కంపెనీలు విలువైన లిక్విడ్ కెమికల్స్ ఉత్పత్తులు నిల్వలు ఉండటం వల్ల రూ.కోట్లల్లో నష్టం వాటిల్లిందని తెలిసింది.






రథోత్సవం.. రమణీయం

దుబ్బాక, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి) : దుబ్బాకలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఘనంగా రథోత్సవం నిర్వహించారు. మేళతాళాలు, భక్తుల భజనలు, నృత్యాలతో స్వామివారి రథాన్ని పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం స్వామివారి హంసవాహన పలకీ సేవా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీకి రాష్ట్రపతి పుట్టినరోజు శుభాకాంక్షలు



राष्ट्रपति
भारत गणतंत्र
PRESIDENT
REPUBLIC OF INDIA

August 05, 2025

Dear Shri Suresh Kumar Shetkar,

I convey my best wishes on your birthday on 08.08.2025.

May God bless you with good health and happiness and many more years of continued and dedicated service to the nation.

With the best wishes,

Yours sincerely,

(Droupadi Murmu)

రాష్ట్రపతి పంపిన లేఖ

నారాయణఖేడ్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం షెట్కార్ పుట్టినరోజు కాగా, ఆగస్టు 5న రాష్టపతి పంపిన లేఖ గురువారం ఖేడ్‌లోని ఆయన స్వగృహానికి చేరింది. ఈ లేఖలో రాష్ట్రపతి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, శాంతి, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి తనకు శుభాకాంక్షలు తెలుపడం జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రజలకు గౌరవదాయకంగా భావిస్తున్నట్లు షెట్కార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్టపతికి కృతజ్ఞతలు తెలిపారు.

కాజీపల్లిలో ప్రభుత్వ భూముల కబ్జా



ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు చేపడతున్న నిర్మాణ పనులు

జిన్నారం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిన్నారం మండలం కాజీపల్లిలో ప్రభుత్వ భూముల కబ్జాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు భూ భారతి స్పెషల్ డ్రైవ్‌లో బిజీగా ఉండగా, అక్రమార్కులు 181 సర్వే నంబర్‌లోని కోటి రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రహరీ పనులు ప్రారంభించారు. స్థానిక పేదల గృహాల పక్కన కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన 300 గజాల స్థలం కూడా ఆక్రమణకు గురైంది. అదేవిధంగా 208 సర్వే నంబర్‌లోని 12 గుంటల స్థలంపై ఉన్న హెచ్చరిక బోర్డును ప్లాస్టిక్ కవర్‌తో కప్పి కబ్జాకు ప్రయత్నించారు. స్థానికుల ఫిర్యాదుతో ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ కవర్‌ను తొలగించారు. అక్రమ నిర్మాణాలు తొలగించి, కబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని ఆర్ఐ హామీ ఇచ్చారు.

ముగిసిన వృక్షశాస్త్ర రాష్ట్రస్థాయి వర్క్‌షాప్



వక్తలను, అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అయోధ్యరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ. సబితారాణి, ఆత్మీయ అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్, సిద్దిపేట కళాశాల పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు సబితా రాణి, రాంరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యశాలల ద్వారా మొక్కలను గుర్తించడం, వాటి ఉపయోగాలు తెలుసుకోవడం నేటి తరానికి ఉపయోగపడుతుందన్నారు. మానవ మనుగడకు మొక్కలు అత్యవసరమని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఉద్ఘాటించారు. అంతకుముందు జరిగిన సాంకేతిక సమావేశంలో డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మొక్కల వర్గీకరణ, హెర్బేరియం తయారీ గురించి వివరించగా, ప్రొఫెసర్ సిది వీరేశం తెలంగాణలో లభించే ఔషధ మొక్కల గురించి ప్రసంగించారు. ఈ సదస్సులో కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం, ఐ.క్యూ.ఏ.సీ కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, కార్యశాల కన్వీనర్ డాక్టర్ రాణి కొమ్మిడి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శైలజ, డాక్టర్ మీరాజ్ ఫాతిమా, స్రవంతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అహో.. అర్బన్ పార్క్

- శరవేగంగా అక్కన్నపేట అటవీ ప్రాంతంలో పనులు
- రూ. 2కోట్ల వ్యయంతో 50 హెక్టార్లలో ఏర్పాటు
- వాచ్ టవర్, గెజిబోలు, ఆటవస్తువులు.. మరెన్నో
- హైదరాబాద్‌వాసులకు విహార కేంద్రంగా..



కొనసాగుతున్న ప్రధాన ద్వారం పనులు

రామాయంపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట మండలంలోని అక్కన్నపేట రిజర్వ్ ఫారెస్ట్ త్వరలో పర్యాటకుల సందడితో కళకళలాడనుంది. దాదాపు రూ.2 కోట్ల కేంద్ర నిధులతో 50 హెక్టార్లలో అర్బన్ పార్క్ రూపుదిద్దుకుంటోంది. మరో ఆరు నెలల్లో ఈ నగరవనం పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. ఈ పార్క్ హైదరాబాద్ ప్రజలకు కూడా ఒక మంచి విహార కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇది అక్కన్నపేట రైల్వే స్టేషన్‌కు కేవలం 2 కిలో మీటర్ల దూరంలోనే ఉంది. గత డిసెంబర్‌లో అర్బన్ పార్క్ యోజన పథకం కింద మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేవలం ఏడు నెలల వ్యవధిలోనే పార్క్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది.

ప్రత్యేక సదుపాయాలు

ఈ అర్బన్‌పార్క్‌లో పర్యాటకులను ఆకట్టుకునేందుకు అనేక ఏరాట్లు చేశారు. ప్రకృతి అందాలను తిలకించేందుకు మూడు అంతస్తుల వాచ్ టవర్‌ను నిర్మించారు. సందర్శకులు విశ్రాంతి తీసుకోవడానికి గెజిబోలు, ఆహ్లాదంగా గడిపేందుకు పిల్లల ఆట వస్తువులు, మరుగుదొడ్లు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు ఏరాటు చేస్తున్నారు. అడవికి రక్షణగా చుట్టూ ఫెన్సింగ్, ఆకర్షణీయమైన మెయిన్ గేటు నిర్మాణం పూర్తయ్యాయి. ప్రవేశానికి టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌కు దగ్గరలో..

హైదరాబాద్ నుంచి వచ్చేవారికి అక్కన్నపేట రైల్వే స్టేషన్ ఒక మంచి ప్రయాణ మార్గం. కేవలం రెండు గంటల్లో అక్కడికి చేరుకుని, స్టేషన్ నుంచి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న పార్కును సందర్శించవచ్చు. ఇది సెలవు దినాల్లో కుటుంబంతో కలిసి గడపడానికి చక్కని ప్రదేశంగా మారడంతోపాటు పర్యాటకంగా ప్రసిద్ధి గాంచనుంది.



నిర్మాణ దశలో వాచ్ టవర్



అడవి మధ్యలో పర్యాటకులు రాకపోకలు సాగించేందుకు దారి



పర్యాటకులు సేద తీరేందుకు కడుతున్న గెజిబో

వేగంగా పనులు..



ఈ అర్బన్ పార్క్ హైవేకు దగ్గరలో ఉండటం వల్ల ప్రయాణికులకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పర్యాటకుల సందర్శనార్థం దీనిని ప్రారంభించనున్నాం. ఈ పార్కుతో ఈ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.

- అంబర్ సింగ్, ఎఫ్ఆర్‌వో

వారం పాటు తిరంగా యాత్ర

- ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు
- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్

మెదక్ అర్బన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా వ్యాప్తంగా వారం రోజులు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధాన మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసాహసాలకు దేశ ప్రజల ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందన్నారు. కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు ఇది నిదర్శనమన్నారు. ప్రజలతో కలిసి తిరంగా యాత్రలు, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ నెల 8 వరకు మండల స్థాయిలో, 9 నుంచి 12 వరకు యువ మోర్చా అధ్వర్యంలో తిరంగా యాత్రలు, దేశభక్తి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 14 వరకు స్వచ్చతా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆగస్టు 15 సందర్భంగా ప్రతీ భారతీయుడికి దేశం పట్ల గౌరవం, అంకిత భావం వివరిస్తూ.. వారికి వారి ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగరవేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ఎన్‌రెడ్డి, శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాములు, స్థానిక సంస్థల జిల్లా ఇంచార్జి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు కాశీనాథ్, సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా నాయకులు సుధాకర్, విజయ్‌కుమార్, రాజేందర్, మల్లారెడ్డి, సిద్దిరాములు, ప్రభాకర్, నాగరాజు, లోకేష్, హర్‌ఘర్ తిరంగా కన్వీనర్లు రంజిత్‌రెడ్డి, అశోక్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

సంగారెడ్డి కొత్త బస్టాండ్ ప్లాట్‌ఫామ్ విస్తరణ

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు ఆర్టీసీ చర్యలు తీసుకున్నది. నారాయణఖేడ్‌తో పాటు ఇతర ప్రాంతాలకు వచ్చే ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు ప్లాట్‌ఫామ్ సమస్య ఏర్పడుతున్నది. అంతేకాకుండా స్థలం తక్కువగా ఉండటంతో నారాయణఖేడ్ బస్సులు రివర్స్ తీసే క్రమంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాట్‌ఫామ్ విస్తరణకు అడుగులు వేశారు. ఇందులో భాగంగా కొత్త బస్టాండ్ ప్రాంగణంలోనే ఖాళీ స్థలాన్ని చదును చేశారు. అంతేకాకుండా బస్సులు వచ్చి, పోయే(ఇన్-ఔట్) మార్గాల్లో మార్పులు చేయనున్నారు. త్వరలో ప్లాట్‌ఫామ్ విస్తరణ పనులు ప్రారంభం కానున్నట్టు డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు.



వరుణుడు కరుణించక.. వరి వేయక..!

- కల్హేర్ మండలంలో అనావృష్టి
- అడుగంటుతున్న భూగర్భ జలాలు, ఒట్టిపోతున్న బోర్లు
- ప్రశ్నార్థకంగా పంటల సాగు, ఆందోళనలో రైతన్న



సన్నటి ధారగా పోస్తున్న బోరు

కల్హేర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా, ఉమ్మడి కల్హేర్ మండలంలో మాత్రం వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పక్కనే ఉన్న నారాయణఖేడ్‌లో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా, ఇక్కడ మాత్రం చినుకు వర్షం లేకపోవడం విచిత్రంగా ఉందని స్థానికులు అంటున్నారు. దీంతో గ్రామాల్లోని కుంటలు, చెరువులు ఎండిపోయి, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట మండలాల్లో పరిస్థితి ఇలాగే ఉంది. ఈ మూడు మండలాల్లోని వందకు పైగా చెరువులు ఉండగా ఒకదానిలో కూడా 10 శాతం నీరు చేరలేదంటే ఈ ప్రాంతంలో వర్షాకాలం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

వరినాట్లు 40 శాతమే..

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏకైక మధ్యతరహా ప్రాజెక్టు అయిన నల్లవాగులోకి కూడా నీరు చేరలేదు. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయిందని రైతులు తెలిపారు. కల్హేర్ మండలంలో 13,000 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 40 శాతం నాట్లు మాత్రమే వేశారు. అవి కూడా బోరు బావుల కిందే. ఈ పంటలు దక్కాలంటే వర్షాలు కురవాల్సిందేని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో బోరుబావుల్లో నీరు తగ్గడంతో, మరో నాలుగైదు రోజుల్లో వర్షాలు రాకపోతే పంటలు ఎండిపోతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరితో పాటు సోయా, పత్తి, పెసర పంటలు కూడా ఎండు దశకు చేరుకున్నాయి. వరి నాట్ల కోసం ఎకరాకు రూ. 5 వేల వరకు ఖర్చు చేసిన రైతులు పెట్టుబడులు నష్టపోతామని దిగాలు చెందుతున్నారు.

నీరు లేక వెలవెల బోతున్న కల్హేర్ మర్రి కుంట



వరి వేయడం మానుకున్నాం..



వరి నాటు వేద్దామని పొలాన్ని దున్ని సిద్ధం చేశాను. కానీ, బోరుబావిలో నీళ్ల అడుగంటిపోయాయి. వాన కోసం ఎదురు చూసి, బోరులో నీళ్ల లేక చివరికి వరి వేయడం మానుకున్నాను.

-ఛత్ర్యా నాయక్, రైతు, మార్డి తండా

బోరుబావిలో నీరు కరువైంది..



రెండున్నర ఎకరాల్లో వరి నాట్లు వేశాను. బోరుబావిపై ఆధారపడి పంట వేయాలని అనుకున్నాను. కానీ, వర్షాలు లేకపోవడంతో బోరులో నీరు రోజురోజుకూ తగ్గిపోతోంది. భారీ వర్షాలు కురిస్తే తప్ప పంట దక్కే అవకాశం లేదు

-ప్రకాష్, రైతు, ఇందిరానగర్

WANTED DISTRIBUTOR

★ డీలర్స్ కావలెను: ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ వారి EV స్కూటర్ల కొరకు జిల్లా & మండల స్థాయిలో డీలర్లు కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు. ఫోన్: 7607812456 AJH- 35009

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

విద్యార్థులకు మెనూ తప్పనిసరి

●బక్రీ చెప్యాల ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

చిన్నకోడూరు/సిద్దిపేట అర్బన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సరిపడినంత, రుచికరంగా భోజనం పెట్టాలని వంట సిబ్బందికి తెలిపారు. కిచెన్ పరిసర ప్రాంతలు ఎల్లపుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులతో పలు యాక్టివిటీస్ చేయించాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే..

విధులు సక్రమంగా నిర్వహించాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ పీహెచ్‌సీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, గ్రామంలో పలువురు లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పీహెచ్‌సీలో రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. పీహెచ్‌సీ పరిధిలోని సబ్ సెంటర్ రిజిస్టర్ వెరిఫై చేసి ఏఎన్ఎంలు ఫీల్డ్‌లో చురుగ్గా పనిచేయాలని సూచించారు. గర్భిణీలు ప్రసవాలకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నట్లు గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని సదుపాయాలతో ఆస్పత్రులు నిర్మిస్తుంటే ప్రైవేట్ ఆస్పత్రికి పంపించవద్దని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ విజయ కృష్ణను ఆదేశించారు. షుగర్, టీబీ పేషంట్‌లను రోజు వారిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ల్యాబ్‌లో పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు.


ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేస్తున్న కలెక్టర్ హైమావతి

ప్రాధాన్యం ప్రకారం సమస్యలు పరిష్కారిస్తాం

సిద్దిపేట కల్చరల్, ఆగష్టు 7 (ఆంధ్రజ్యోతి) : అర్‌అండ్‌ఆర్ కాలనీ వాసులకు అందజేయబడిన ఓపెన్ ప్లాట్స్‌లో మిషన్ భగీరథ లైన్, ఎలక్ట్రిసిటీ లైన్‌లు వేసే ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో సమన్వయంతో పని చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. అలాగే ప్రాధాన్యత ప్రకారం ఒక్కో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో గజ్వేల్ అర్అండ్ఆర్ కాలనీ సమస్య, సిద్దిపేట డివిజన్ పలు కెనాల్ భూ సేకరణ గూర్చి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. సిద్దిపేట డివిజన్‌లో వివిధ ప్యాకేజీల ద్వారా చేయబోయే అదనపు టిఎంసి, మెయిన్, డిస్ట్రిబ్యూటరీ, మైనర్ కెనాల్, ఇతరత్ర పనుల కోసం పలు మండలాల్లో చేయావల్సిన, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 47 మందికి జరిమానా

సిద్దిపేట క్రైం, ఆగస్ట్ 7(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, టూ టౌన్ సీఐ ఉపేందర్ తన సిబ్బందితో కొన్ని రోజులగా సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్‌లలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో 47మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా పటుకున్నారు. వారిని గురువారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషయల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా విచారణ చేసి 47 మందికి రూ.85,500 జరిమానా, వారిలో ఒకరికి మూడు రోజులు జైలు శిక్ష విధించారు.

అక్రమంగా డంప్ చేసిన ఇసుక స్వాధీనం

చిన్నకోడూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) :ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా డంప్ చేసిన ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సైఫ్ అలీ తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలం అనంత సాగర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను డంపు చేశారనే నమ్మదగిన సమాచారంతో బుధవారం సాయంత్రం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చిన్నకోడూరు పోలీసులు సంయుక్తంగా వెళ్లి తనిఖీ చేశారు. అక్రమంగా డంపు చేసిన సుమారు 100 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఇసుకను డంపు చేసిన గ్రామానికి చెందిన కనకయ్య, స్వామి, రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బిడ్డకి తల్లిపాలే శ్రేయస్కరం

కుకునూరుపల్లి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తిప్పారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవిరెడ్డి మాట్లాడుతూ.. పసిపిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని, తల్లిపాలలో రోగ నిరోధకశక్తిని పెంచే సామర్థ్యం ఉంటుందని, తల్లిపాలు ఇవ్వడం వల్ల లాభాలు, పిల్లలు ఆ పాలను తాగడం వల్ల వారికి కలిగే లాభాల గురించి తల్లులకు వివరించారు. ముఖ్యంగా ముర్రుపాల ప్రాముఖ్యతను తెలిపారు.

చేనేత కార్మికులకు సన్మానం


చేనేత కార్మికులను సన్మానిస్తున్న రామకోటి రామరాజు

జగదేవ్‌పూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని తిమ్మాపూర్‌లో నేత కార్మికులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ చేతులతో ఎన్నో అద్భుతాలను తన దైన శైలిలో సృష్టించే వారు చేనేత నేతన్నలని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. సన్మానం పొందిన వారిలో వీరబత్తిని ఉప్పలయ్య, సిద్ది రాములు, మల్లయ్య, యాదగిరి, కనకయ్య, బాలరాజ్, కుమార్, కిష్టయ్య, పోచయ్య, సత్యనారాయణ, నరేందర్ తదితరులు ఉన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడిగా గాడిపల్లి అనూప్


నియామక పత్రాన్ని అందజేస్తున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్

గజ్వేల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పద్మశాలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడిగా గాడిపల్లి అనూప్‌ను నియమిస్తూ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గజ్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో గురువారం అనూప్‌కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలని, నిరుపేద పద్మశాలీలకు అండగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా అనూప్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవిని అప్పగించిన పద్మశాలి సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దేశ, ధర్మ రక్షణలో ప్రతి పౌరుడు ముందుండాలి


పోలీసులకు రాఖీ కడుతున్న ఉమారెడ్డి

సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : దేశ అంతర్గత రక్షణలో రక్షణగా ఉంటున్న రక్షకభటుడు లాగా ప్రతి పౌరుడు ఈ దేశం పట్ల, ధర్మం పట్ల రక్షణగా ఉండాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా రెడ్డి అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా మహిళ మోర్చా ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ, కానిస్టేబుళ్లకు ఆమె రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

పొలం బాట పట్టిన బడి పిల్లలు


వరి నాట్లు వేస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు,రైతులు

దౌల్తాబాద్,అగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బడికి వెళ్లి పుస్తకాలతో కుస్తీలు పట్టడమే కాదు.. పొలంలోకి దిగి పంటలు ఎలా పండిస్తారో తెలుసుకోవడానికి పొలం బాట పట్టారు విద్యార్థులు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రామ సమీపంలోని పంజ రవి పొలంలో వరి నాట్లు వేస్తున్న విషయం తెలుసుకొని రైతులతో కలిసి విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, ఉపాధ్యాయులు నర్సింహులు, రజీత,జ్యోతి,రోజా వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి బోధనలో భాగంగా ఈ ఫీల్డ్ విజిట్ చేశారన్నారు. ధాన్యం బియ్యం రూపంలో ఎలా పండుతుందో విద్యార్థులకు ప్రత్యక్షంగా తెలియజేశారు. రైతులు ఆహారం పండించడానికి పడే కష్టం తెలిసిన వారు ఖచ్చితంగా ఆహారం వృధా చేయరాదన్నారు. విద్య బోధనతో పాటు విద్యార్థులలో నైపుణ్యాల పెంపునకు వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన ఎంతో అవసరమని తెలిపారు.కార్యక్రమంలో రైతులు పంజ రాములు, వజ్రవ్వ తదితరులు ఉన్నారు.

సాగు.. సంక్షోభం!

(5వ పేజీ తరువాయి)

ఎకరాల వరకు సాగు తగ్గుకుంటూ వస్తుంది. జిల్లాలో నీటి ప్రాజెక్టు నిర్మాణం నుంచి ఆరుతడి పంటలు తగ్గుకుంటూ వచ్చినప్పటికీ, కనీసం వర్షాధారిత పంటలకు కూడా ఈసారి అవకాశం లేకుండా పోయింది.

వాగు పరీవాహకంలోనూ

జిల్లాలో ప్రధానంగా కూడవెల్లి, మొగిలితుమ్మద, నక్కవాగు, హల్దీవాగు, అక్కన్నపల్లి వాగులున్నాయి. ప్రధానంగా వాగు పరివాహన ప్రాంతంలోని రైతాంగం వాగులు పారుతాయనే ఆశతో నారుమళ్లు వేసుకున్నారు. గతంలో మల్లన్నసాగర్ ద్వారా కూడవెల్లి, రంగనాయక సాగర్ నుంచి పెద్దవాగుకు, కొండపోశమ్మ ద్వారా హల్దీవాగులు నింపేవారు. మూడేళ్ల క్రితం మూడు పర్యాయాలు నీటిని విడుదల చేశారు. దీనిద్వారా కూడవెల్లి వాగుపై 54 చెక్‌డ్యాంలు, మండపల్లి పెద్దవాగు మీద 38 చెక్‌డ్యాంలు నిండేవి. మరోసారి జనవరి, మార్చిలో వాగులు మల్లన్నసాగర్, కొండపోచమ్మ ద్వారా నిండేది. ఈసారి ప్రభుత్వం మారడంతో మల్లన్నసాగర్ నీటిని విడుదలకు అనేక ప్రయత్నాల ద్వారా విడుదల అయ్యాయి. జనవరిలో నీటిని విడుదల చేసిన ప్రభుత్వం మరోసారి విడుదలకు సానుకూలంగా స్పందించలేదు. కూడవెల్లి వాగు పూర్తిగా వట్టిపోయింది. దీంతో పరివాహక ప్రాంతంలో సాగు దెబ్బతిన్నది. కాలువల ద్వారా తగినంతగా నీరు రాకపోవడంతోపాటు, వర్షం కూడా సకాలంలో రాకపోవడంతో వేసిన నాట్లు కూడా ఎండిపోతున్నాయి.

'బిస్మాట్' సంఘం నూతన కార్యవర్గం


జిల్లా బిస్మాట్ సంఘం నూతన కార్యవర్గం

సిద్దిపేట క్రైం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో గురువారం సిద్దిపేట జిల్లా తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై, జిల్లా కార్యవర్గానికి ఎన్నుకున్నారు.బిస్మాట్ జిల్లా అధ్యకుడిగా ఆరవసారి జగ్గు మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా గణగోని శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దాచవరం సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సికిందర్, గంగరవేణు రవి , సంయుక్త కార్యదర్శిగా రెడ్డి సురేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎజాస్ అలీ, రవీందర్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా చింతాకుల సత్యం, వడ్డేపల్లి బాలకృష్ణ, వెంకటయ్య , మహమ్మద్ అజీముద్దీన్ , కార్యవర్గ సభ్యులుగా మామిడాల వెంకటేష్, స్వామి దాస్. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిస్మాట్ జిల్లా అధ్యక్షుడు జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ 12సంవత్సరాల నుంచి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు


చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రాఖీలు కడుతున్న విద్యార్థినిలు

చిన్నకోడూరు/ మర్కుక్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థుల చేతులకు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

●బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మద్దూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామ పిట్టల కాలనీ వాసులు కనీస సౌకర్యాలకు నోచుకోకుండా దుర్భరమైన జీవితాన్ని కొనసాగిస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ తెలిపారు. గురువారం పిట్టలకాలనిని సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడారు. విషపురుగుల మధ్య, కనీస వసతులు లేకుండా జీవనం సాగిస్తుండటం బాధాకరంగా ఉందన్నారు. నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్ మిషన్ స్కీంలో ఇంటింటికి మరుగుదొడ్లు అందిస్తే దరిచేరని పరిస్థితి నెలకొనడం శోచనీయంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు కనపడటం లేదని మండిపడ్డారు. తక్షణమే నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారి పక్షాన బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. పిట్టల గూడెం మీదుగా రేబర్తి వరకు బీటీ రోడ్డు పనులు నిలిచిపోయయాన్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

హామీలను గాల్లో కలిపిన కాంగ్రెస్

●బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): లోకల్‌బాడీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాలం దాటినా ఒక్క స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేకపోయారని, ప్రజలకు ముఖం చూపించలేకనే లోకల్ బాడీ ఎన్నికలు జరపడం లేదన్నారు. గాంధీభవన్ నుంచి గజ్వేల్ దాకా కాంగ్రెస్ పార్టీలో కీచులాటలు, తన్నులాటలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం గాల్లో కలిపిందని, ప్రజలు కర్రు కాచి వాత పెడతారని గుర్తించి ఢిల్లీలో దీక్ష పేరిట నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల వంకతో లోకల్‌బాడీ ఎన్నికలను వాయిదా వేస్తున్నారని, ఢిల్లీ దీక్షకు వారి పార్టీ అగ్రనాయకులైన రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున ఖర్గేలు హాజరు కాలేదని, ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఈ విషయంలోనే అర్థం అవుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందడం లేదని, కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, రైతాంగానికి అవసరమైన నీటిని వెంటనే కాలువల్లోకి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట నాయకులు ఊడెం కృష్ణారెడ్డి, ఎం శ్రీనివాస్, నవాజ్‌మీరా, బెండే మధు, నరేశ్, రమేశ్, సురేశ్, ఉమర్, హైదర్‌పటేల్, బొగ్గుల చందు, స్వామి తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Sriram Finance Ltd., Husnabad Branch వారు ఇచ్చిన సూచనల ప్రకారం యావన్మందికి తెలుపునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్‌లో తెలిపిన స్థిరాస్తి రిజిస్టర్ తనఖా చేయించుకొనుటకు శ్రీ దేశ్యాల సంతోష్‌కుమార్ S/o. సత్తయ్య గారితో ఋణము ఒప్పంద వ్యవహారము చేసుకొన్నారు. సదరు వ్యవహారముకు సంబంధించి సదరు స్థిరాస్తి పై ఎవరైనను ఋణము, తాకట్టు, క్లైములు, తనఖా, అగ్రిమెంట్స్ కోర్టు వివాదములు తదితర వ్యవహారములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (7) ఏడు దినములలో క్రింద సంతకం చేసిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియ చేయగలరు. తదుపరి అభ్యంతరములు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు: సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, హుస్నాబాద్ గ్రామము, హుస్నాబాద్ పురపాలక సంఘం పరిధిలో గల సర్వే నెం. 3/8 విస్తీర్ణం 122.22 చ.గ అనగా 102.17 చ.మీ. ఖాళీ భూమి ఇల్లు నెం. 16-88/1 కలిగియున్న ఖాళీ భూమిలో ఏర్పాటైన నిర్మాణము. (VLTN NO. 2117402788) సదరు ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: గుగులోతు సారయ్య ప్లాటు, ఉత్తరం: పిట్టల మధు ప్లాటు, దక్షిణం: బానోతు సంధ్య ప్లాటు

ఇట్లు సం/- తునికి శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ ఇ.నెం. 2-10-119, హనుమాన్ దేవాలయం ఎదురుగా, జ్యోతినగర్, కరీంనగర్, సెల్ : 9440070078

నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం


డ్రోన్‌తో నానో యూరియా స్ప్రేను క్షేత్ర ప్రదర్శన చేస్తున్న ఏవో సాయికిరణ్

దౌల్తాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పంటలకు నానో యూరియా వాడటం వల్ల రైతులకు మరియు పర్యావరణానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని దౌల్తాబాద్ వ్యవసాయ శాఖ అధికారి సాయికిరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని శౌరీపూర్ గ్రామానికి చెందిన రైతు ఆరోగ్యరెడ్డి డ్రోన్‌తో మొక్కజొన్న చేనులో నానో యూరియా స్ప్రే చేస్తుండంతో వ్యవసాయాధికారి సాయికిరణ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ.నానో యూరియాతో రైతులకు ఖర్చు తక్కుత సమయం ఆదా అవుతుందన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్

కొమురవెల్లి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజలతో మమేకావుతూ వారి సమస్యలను తెలుసుకోవడానికే కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు. మల్లికార్జున స్వామి ఆలయ పరిసర దుకాణ యజమానులతో, ప్రజలతో మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ..భక్తులకు గదులు అద్దెకు ఇచ్చే యజమానులు భక్తుల పూర్తి వివరాలు తెలుసుకొని అద్దెకు ఇవ్వాలన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా తీజ్ వేడుకలు


మొలకల బోట్టలతో గిరిజన మహిళలు

అక్కన్నపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకైన తీజ్ పండుగ ఘనంగా జరిగింది. అక్కన్నపేట మండలంలోని పంతులుతండా గ్రామపంచాయతీ పరిధిలోని తారాచంద్ తండాలో గురువారం సాయంత్రం గిరిజనులు అట్టహాసంగా నిర్వహించారు.

గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు

●సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య


సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్‌విండో చెర్మన్ శివయ్య

హుస్నాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కేసీఆర్ పదేళ్ల పాలనలో గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను పూర్తి చేసి గౌరవెల్లిని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన పొన్నం ప్రభాకర్ గెలవగానే గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణం కొరకు రూ. 430 కోట్లు మంజూరు చేయించారని, ప్రస్తుతం భూ సేకరణ జరుగుతుందని తెలిపారు.

అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలి

చిన్నకోడూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వైద్య సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి ఆస్పత్రికి వచ్చే పేషంట్‌లకు వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమా అగర్వాల్ సూచించారు. చిన్నకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా ముందస్తుగా తెప్పించుకోవాలన్నారు. అనంతరం ఆమె చిన్నకోడూరు, రామంచ గ్రామాల్లో సబ్ సెంటర్ భవన నిర్మాణాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

నాయకుల అండదండలతో ఆక్రమణలు

కోహెడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని సముద్రాల గ్రామంలో గాండ్ల వారి కుంట కట్టని తొలగించి, పూడ్చిన కుంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి అక్రమనకు గురైన కుంట వివరాలను ఆయన సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండదండలతోనే కుంటను ఆక్రమిస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతుందని ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిని డీపీవో కార్యాలయానికి సరెండర్ చేసినట్లు ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి సరెండర్

బెజ్జంకి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చీలాపూర్‌పల్లి పంచాయతీ కార్యదర్శి ఎండీ. రఫీ డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నాడు. విధులకు గైర్హాజరవుతుండటంతో పాటు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను నమోదు చేయకపోవడం, ఓటరు వివరాలు, మ్యాపింగ్ ప్రక్రియ, ఉపాధి హామీలో పిట్టింగ్, ప్లాంటింగ్ పనులు చేయకపోవడం, మద్య సేవించి విధులకు హాజరువుతుండటంతో సరెండర్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

రాయపోల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమైన పాత్ర పోషిస్తాయని గజ్వేల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) నర్సింహులు పేర్కొన్నారు. గురువారం ఆయన రాయపోల్ మండలం రామారం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో కేసులు తక్కువగా నమోదవుతున్నాయని అన్నారు. సీసీ కెమెరాలు ఉంటే ఏ చిన్న సంఘటన జరిగినా పూర్తి ఆధారాలు లభించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని గ్రామాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే రైతుల సంక్షేమం

కొమురవెల్లి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యమనీ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం తపాస్‌పల్లి రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల నుంచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొమురవెల్లి, చేర్యాల, మద్దూర్, ధూళిమిట్ట ప్రాంతంలోని నేలను సస్యశ్యామలం చేయడానికి తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే తపాస్‌పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం రిపోర్టు తయారుచేసి ఆనాటి సీఎం రాజశేఖర్ రెడ్డిని కలిసి ఒప్పించినట్లు తెలిపారు. రైతులకు రైతు భరోసా అందిస్తూ అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రైతన్నలు అండగా నిలవాలని కోరారు.

12 ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్ల పంపిణీ

● పదోతరగతి విద్యార్థులకు మోదీ కానుక



సైకిళ్లను అందజేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి

కోహెడ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థులకు అండగా నిలబడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పీఎం మోదీ జన్మదిన కానుకగా పదోతరగతి విద్యార్థులకు రూ 24, 50 లక్షల విలువ చేసే 304 సైకిళ్లను ఉచితంగా అందజేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాంగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కోహెడ, గుండారెడ్డిపల్లి, శ్రీరాములపల్లి, సీసీపల్లి గ్రామాల్లో సైకిళ్లను విద్యార్థులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 12 హైస్కూల్లో వీటిని పంపిణీ చేశామన్నారు. పదోతరగతి ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధించి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి రిటర్న్ గిఫ్టుగా తిరిగి ఇవ్వాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఎండీ మహమ్మద్, తిరుపతి, పార్టీ మండల అధ్యక్షులు జాలిగం రమేష్, జిల్లా కౌన్సిల్ ఖమ్మం వెంకటేశం, ముంజ సాగర్, గుగ్గిళ్ల శ్రీనివాస్, కొండేటి నగేష్, కుమారస్వామి తదితరులున్నారు.

ఓటు ప్రాముఖ్యంపై విద్యార్థుల్లో అవగాహన

సిద్దిపేట రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే ఓటు ప్రాముఖ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో మురళీధర్ శర్మ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఓటు ఒక వజ్రాయుధం. దానిని విచక్షనతో ఉపయోగించుకోవాలన్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలుపడం కోసం పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ పరిశీలించారు.

సమస్యలను పరిష్కరించాలి

బెజ్జంకి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని బీజేపీ నాయకులు కోరారు. వారు గురువారం బెజ్జంకి తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో తారు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని తోటపల్లి ప్రాజెక్టు కింద కోల్పోయిన భూములను తిరిగి రైతులకు ఇవ్వాలన్నారు. తోటపల్లి చెరువు అభివృద్ధిలో భూములు కోల్పోయిన కొంత మంది రైతులకు పరిహారం అందలేదన్నారు. బెజ్జంకి, తోటపల్లిలోని ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, గుండారంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన భూములకు హద్దు చూపాలని కోరారు. మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిని కేటాయించడంతో పాటు నూతనపోలీసు స్టేషన్, పశువుల ఆస్పత్రి, అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలని కోరారు.